నేటి దినపత్రిక


# సూర్య


www.suryaa.com


17 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 12 జూలై 2024 పేజీలు 8





# మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ పై దృష్టిపెట్టాలి

- మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ పై దృష్టిపెట్టాలి.
- ప్రతిరోజు ఉదయం వార్డుల్లో పర్యటించాలి.
- ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవాలి.
- కుక్కల దాడులు అరికట్టాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు .
- సంగారెడ్డి పట్టణ శానిటేషన్ పరిస్థితి పై కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆగ్రహం.




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో శానిటేషన్ పరిస్థితి పై జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆగ్రహం వ్యక్తం చేశారు . గురువారం క్యాంపుకార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ , జిల్లా పశు సంవర్ధక శాఖఅధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు, ప్రధాన కూడలల్లో, చర్చి సమీపంలోని వార్డులలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోవడం పై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి పట్టణంలో శానిటేషన్ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు మున్సిపల్ కమిషనర్ ఉదయమే వార్డులో పర్యటించాలన్నారు. వార్డులో పర్యటించి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకోవాలి అన్నారు. తాగునీటి సమస్యలు ,పారిశుద్ధ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. పారిశుద్ధ్య ఆటోలు పట్టణంలోని అన్ని వార్డులు కవర్ చేయాలని, ప్రతి వార్డుకు ఆటోలు తీరగాలన్నారు. ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త వేరుచేసి సేకరించాలన్నారు.ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించాలని అధికారులు ఆదేశించారు . ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలి చెత్తను ఆటోలో వేయకుండా రోడ్లపై వేసేవారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు .దాబా హోటల్స్, చికెన్ సెంటర్లు వేస్టేజిని రోడ్లపై పారేయకుండా చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు . అలా చెత్త వేసావారిని గుర్తించి ఐదు నుంచి పదివేల వరకు జరిమానా విధించాలని అన్నారు . పట్టణంలో కుక్కలు రెండోసారి బాలు నీపై దాడి జరగడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు ఇలాంటి సంఘటనలు మళ్లీ జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. కుక్కల పాపులేషన్ తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను



ఆదేశించారు.వీధి కుక్కలు ఎక్కువగా తిరిగే వార్డుల్లో వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో కుక్కల దాడులు అరికట్టాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు . మున్సిపాలిటీ వార్డులలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని , బ్లీచింగ్ ఆయిల్ బాల్స్ ఫాగింగ్ ఏర్పాట్లతో దోమల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఈ సమీక్షలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీంధర్ ప్రసాద్ , మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ చవాన్ , శానిటరీ ఇన్స్పెక్టర్ లు , ఎన్ జి ఓ లు తదితరులు పాల్గొన్నారు .

# పాఠశాల విద్యార్థులతో చాకిరి..?

జిన్నారం మేజర్ న్యూస్:ఓ పాఠశాలలో విద్యార్థులతో ఆహార పదార్థాలతో చాకిరి చేయిస్తున్న ఉదంతం ఇది.. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ అర్బన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను అక్షయపాత్ర సరఫరా చేస్తోంది.కాగా గురువారం అక్షయపాత్ర ఆహార పదార్థాలను సరఫరా చేయడానికి రాగా ఆహార పదార్థాలను ఆటో నుండి దింపి విద్యార్థులతో వెట్టి చాకిరి చేసేలా మోయించారు.సరఫరా



చేసే వ్యక్తులు, పాఠశాల ఆయా కళ్ళముందే విద్యార్థులు ఆహార పాత్రలను పాఠశాలల్లోకి తీసుకెళ్లారు. ఒకవేళ వేడిగా ఉన్న ఆహార పదార్థాలు విద్యార్థులపై ప్రమాదవశాత్తు పడితే పరిస్థితి ఏంటో ఊహించుకోవచ్చు. చిన్నారులతో పనులు చేయించుకోవడం పై పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఆహారం సప్లై చేసే వ్యక్తులపై స్థానికంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గమనించాలని మున్సిపల్ వాసులు కోరుతున్నారు.

# రైతులు అధిక రాబడి పొందే పంటలను ప్రోత్సహించాలి

రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంగా ముందుకు సాగాలి.
వ్యవసాయ అధికారులు
క్షేత్రస్థాయిలో నిబద్దతో పని చేయాలి.
కొల్చారం మండలం రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై సమీక్షలో పాల్గొన్న
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



మెదక్ మెదక్ న్యూస్ ప్రతినిధి ; గురువారం కొల్చారం మండలం రైతు వేదిక నందు వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులకు ఆయిల్ ఫామ్ సాగు విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వ్యవసాయ శాఖ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్నదే లక్ష్యంగా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎక్కువ గిరాకీ ఉన్న సేవలను రైతులకు అందించి, ప్రకృతికి నష్టం వాటిల్లకుండ వ్యవసాయాన్ని జీవనోపాధి నుంచి వ్యాపారాత్మకంగా చేసుకునేందుకు చేయూతనిచ్చి తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు . ఉత్పత్తి ఖర్చు తగ్గించి రైతుల వ్యవసాయ రాబడిని పెంచల రైతులలో చైతన్యం కల్పించాలన్నారు.రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ ఆదాయం పెంపొందించే మార్గాలపై దృష్టి సారిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసేటువంటి వ్యవసాయ శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేస్తూ రైతుల యొక్క ఆదాయం పెంచుతూ దేశం యొక్క అభివృద్ధిలో వ్యవసాయ పాత్ర పెంపొందించే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి వ్యవసాయ విస్తీర్ణాధికారి రైతు వేదికలలో నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ తన క్లస్టర్ పరిధిలో గల గ్రామాలను పర్యటిస్తూ పర్యటన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలిపే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని తప్పనిసరిగా ప్రతి రైతు వేదిక క్లస్టర్ పరిధిలో 20 మంది రైతులతో సేంద్రియ సాగు విధానం చేపట్టాలని బ్యాంకులో రుణాలు పొందలేని రైతుల వివరాలను సేకరించి వారికి సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు మంజూరు అయ్యేవిధంగా రైతులకు తోడ్పాటు అందించాలని చెప్పారు.ఉత్తమ పద్ధతులు పాటిస్తున్నటువంటి రైతులను ఎంపిక చేసి మిగతా రైతులకు ఆదర్శప్రాయంగా ఉండే విధంగా వాళ్ళు చేసిన పద్ధతులను మిగతా రైతులు పాటించే విధంగా కృషి చేయాలని అన్నారు.రైతు భరోసా రైతు బీమా పీఎం కిసాన్ పంటల నమోదు వరి కొనుగోలు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు వంటి కార్యక్రమాల్లో వ్యవసాయ విస్తారణ అధికారులు చురుకుగా పాల్గొంటూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని వివరించారు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ అధికారులు సహాయ సంచాలకులు తమ పరిధిలో గల మండలాలు మరియు డివిజన్లలో ఫర్టిలైజర్ దుకాణాలను విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తూ ఎట్లాంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని రైతులకు సరిపడా ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# డివిజన్ అభివృద్ధే నా లక్ష్యం

## – కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ సుజాత నాయక్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో హనుమాన్ నగర్ లో రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసినప్పటికీ నిధుల కొరత వల్ల అట్టి పనులు ఆగిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు . అక్షరాల77 లక్షల 30 వేల తో డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఇటీవల జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం నిర్వహించి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరినట్లు తెలిపారు .ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అట్టి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ హేము నాయక్, సిబ్బంది ,హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, గంధం శ్రీనివాస్ ,షాకీర్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,మమత ,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.ఓ.లను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు

# ఎమ్మెల్యే దానంకు వినతిపత్రం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రద్దయిన వి.ఆర్.ఓ.లను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చి, వారికి సరి సమానమైన హోదా,ప్రమోషన్లు కల్పించి,హైదరాబాద్ రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ గురువారం ఖైరతాబాద్ ఏమ్మెల్యే దానం నాగేందర్ నివాసానికివెళ్ళి ప్రత్యేకంగా తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గోల్కొండ సతీష్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందంకల్సి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ జిల్లాలో వార్డు స్థాయి అధికారి లేకపోవడంతో ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన వీలుకలుగకపోవడంవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఏదుర్కొంటున్నారని వారు గుర్తు చేశారు. మండల కార్యాలయాల్లో సరిపడా సిబ్బంది లేకపోవడంవల్ల ప్రజలకు సత్వరమే వివిధ రకాల ధృవీపత్రాలను జారీ చేయడంలో తీవ్ర ఇబ్బందులే కాకుండా వేల కొలది ధృవీకరణ పత్రాలు రావడంతో వాటిని పరిష్కరించడంలో ఉన్న రెవెన్యూ సిబ్బందికి తలకు మించిన భారంగా మారిపోతుందన్నారు. రెవెన్యూ శాఖలో సిబ్బందిని మరింత పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తగిన చొరవ తీసుకోవాలన్నారు. ఏమ్మెల్యే దానం నాగేందర్‌నుకల్సిన వారిలో జే.ఏ.సి. చైర్మన్ గోల్కొండ సతీష్,అదనపు సెక్రెటరి జనరల్ పల్లెపాటి నరేష్,వైస్ చైర్మన్ చింతల మురళి,జే.ఏ.సి. నాయకుడు రాము,కోశాధికారి శేఖర్,మేడ్చల్ జే.ఏ.సి.నాయకుడు శ్రీహరి నాయక్ తదితరులు ఉన్నారు.

# 'చెత్తవేయొద్దు'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అలవాటుగా రోడ్డుపక్కన చెత్త వేయవద్దని జీహెచ్ఎంసీ అధికారులు పేర్కొంటున్నారు. ఈమేరకు సాధారణంగా ప్రజలు చెత్తవేసే స్థలాల వద్ద జీహెచ్ఎంసీ స్వీపర్లు గస్తీ కాస్తున్నారు. దీంతో మంచి ఫలితాలు వచ్చాయని స్వీపర్లు పేర్కొంటున్నారు.బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లంబాడీ బస్తీ వద్ద గస్తీ కాస్తున్న ఓ స్వీపర్లను ప్రజలు అభినందిస్తున్నారు.

# బిగ్ బాస్ ఓటీటీ 3లో ఉన్న సాయి కేతన్ రావు బర్త్ డే సెలబ్రేషన్స్

## – హైదరాబాద్‌లో జరిపిన బెస్ట్ ఫ్రెండ్ శివంగి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బిగ్ బాస్ ఓటీటీ 3 లో ఉన్న సాయి కేతన్ రావు బర్త్ డే సెలబ్రేషన్స్ హైదరాబాద్‌లో ఆయన తల్లి, సోదరి మధ్య బెస్ట్ ఫ్రెండ్, సహనటి శివంగి ఖేద్కర్ ఘనంగా జరిపారు. సాయి బిగ్ బాస్ హౌస్‌లో ఉన్నప్పటికీ శివంగి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సాయి కేతన్ రావు, శివంగి ఖేద్కర్ ను అభిమానులు ముద్దుగా సాయిషి అని పిలుస్తూ ఉంటారు. మెహందీ హై రచ్నే వాలీలో వారి కెమిస్ట్రీతో తెరపై మ్యాజిక్ చేశారు. ఇది వృత్తిపరమైన విజయాన్ని అందించడమే కాకుండా వ్యక్తిగత బంధాన్ని కూడా ఏర్పరచింది. సాయికి మద్దతు ఇవ్వడానికి శివంగి వీకెండ్ కా వార్ ఎపిసోడ్‌లో బిగ్ బాస్ హౌస్‌ని సందర్శించిన విషయం విదితమే. ఈ సందర్భంగా శివంగి ఒక వీడియో రిలీజ్ చేసింది. ఈ వీడియోలో ఆయన్ను ఆప్యాయంగా 'టుటు' అని సంబోధించింది. ఆమె మాట్లాడుతూ 'మెనీ, మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే, టుటు, ఈ పుట్టినరోజు మీది. కలిసి లేము అని నాకు తెలుసు, కానీ నేను మీ గురించి చాలా గర్వంగా ఉన్నాను. మీరు ట్రోఫీని గెలవాలని కోరుకుంటున్నాను, మీరు కొత్త వ్యక్తిగా బయటికి వస్తున్నారని నాకు తెలుసు, దయచేసి ట్రోఫీని గెలుచుకుని రండి' అని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన వీకెండ్ కా వార్ ఎపిసోడ్‌కు వచ్చినప్పుడు శివంగి ఖేద్కర్ లాకెట్, గొలుసు ధరించారు. సాయి కేతన్ రావు మెడలో కూడా అదే లాకెట్, గొలుసును కొంతమంది బిగ్ బాస్ పోటీదారులు గమనించారు. దీనిపై తోటి కంటెస్టెంట్ చంద్రిక సాయిని ఆటపట్టించింది. పుట్టినరోజు వీడియోలో శివంగి సందేశానికి రొమాంటిక్ టచ్ జోడించి.. ఆ గొలుసును ముద్దాడింది. శివంగి సందేశం చాలా మంది హృదయాలను తాకింది. సాయి స్పందన చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇది బిగ్ బాస్ హౌస్‌లో ఆయనకు ప్రేరణగా నిలవనుంది. హైదరాబాద్‌లోని ఇంట్లో స్నేహితులు, కుటుంబ



సభ్యులు ఆయన తల్లి సంగీత్త సెగు, సోదరి అదాతో కలిసి ఈ ప్రత్యేక వేడుకను జరుపుకున్నారు. సాయికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు హృదయపూర్వక శుభాకాంక్షలతో మనస్సును హత్తుకునే వీడియోను సృష్టించారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. సంగీత్త, అదా కేక్ కట్ చేసి సాయి పట్ల తమకున్న ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేశారు. తల్లి సంగీత్త పుట్టినరోజు నాడు మొదటిసారిగా లేకపోవడంతో ఆనందంతో కన్నీళ్లు పెట్టుకుంది. 'నా జీవితంలో నువ్వు ఉండడమే నా ఆనందానికి రహస్యం. హ్యాపీ బర్త్ డే డియర్ సన్' అంటూ భావోద్వేగంతో చెప్పారు. గత పుట్టినరోజుల నుంచి ఉన్న ప్రత్యేక క్షణాలను కుటుంబ సభ్యులు గుర్తు చేసుకున్నారు. సాయి ఇనస్టాగ్రామ్ ఖాతా ఇప్పుడు 525కే అనుచరులను కలిగి ఉంది.బిగ్ బాస్ హౌస్ నుంచి సాయి కేతన్ రావు తిరిగి రావడాన్ని చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. శివంగి సందేశం పునఃకలయిక నిరీక్షణను మరింత పెంచింది. సాయి ఇంటి నుంచి బయటకు వచ్చే క్షణం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయన అభిమానులు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తమ ప్రేమను కురిపించారు. పుట్టినరోజున ట్రెండ్ చేశారు. ఈ సమయంలో అతని ఖాతా 1.1 కోట్ల మంది వీక్షకులకు చేరుకుంది. ఫలితంగా ట్రాఫిక్ 1724 శాతం పెరిగింది.సాయి బిగ్ బాస్ హౌస్‌లో ఉండటంతో తన తల్లి, సోదరి, కుటుంబాన్ని, ప్రాణ స్నేహితులను మిస్ అవుతున్నారు. కానీ బీబీ హౌస్ మేట్స్ పుట్టినరోజు వేడుకలు జరిపి ఆశ్చర్యపరిచారు. ఆ లోటు లేకుండా చేశారు. ఇంట్లో కేక్ తయారు చేశారు. హౌస్ మేట్స్ తమ మధ్య ఉన్న విభేదాలను మరచిపోయి సాయి పుట్టినరోజును జరుపుకున్నారు.

## షౌకత్ ఆలీకి జిల్లా ఉత్తమ ఆరోగ్య అధికారిగా అవార్డు



జవహర్ గర్, మేర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నతంగా సేవలందిస్తున్న ఎచ్ఈఓ ఎండీ షౌకత్ ఆలీకి ప్రపంచ జనాభా దినోత్సవం సందర్బంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఉత్తమ ఆరోగ్య అధికారిగా అవార్డు వరించింది. ఈమేరకు గురువారం రాష్ట్ర వైద్య , ఆరోగ్య ధికారి డాక్టర్ రవిందర్ నాయక్, జిల్లా మెడికల్ హెల్త్ అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి చేతులమీదుగా అవార్డును షౌకత్ ఆలీ అందుకున్నారు. షౌకత్ ఆలీ గత కొన్ని సంవత్సరాలుగా రోగులకు విషేశ సేవలందిస్తున్నారు. ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి తనకు ఈఅవార్డు అందించినట్లు ఆయన తెలిపారు.

# పుస్తక సంబరం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ కొక్కుల శివకృష్ణ రచించిన సముద్రనానీల పుస్తకం ఆవిష్కరణసభలో కవితో పాటు మిత్రులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.కవి రాసిన తొలిపుస్తక సంబరాల్లో వారు పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది.

## తూముల రవి కుమార్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో ని జూబ్లీహిల్స్ మరియు ఖైర్తబాద్ ఖైరతాబాద్ అసెంబ్లీ లో తూముల రవి కుమార్ పటేల్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే సురేష్ కుబేరుడు, శ్రీనివాస్ చారి ,ఆదినారాయణ యాదవ్, సాయికుమార్, దొడ్డి మల్లేష్ యాదవ్,జెకే మల్లేష్ ముదిరాజ్ ,అనిల్ కుమార్, వాసుదేవ్ పటేల్ అరవింద్ కుమార్ గౌడ్ ,రాజా కుమార్ వీరందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు .బండి సంజయ్ మరిన్ని పదవులు పొందాలని, అయన నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి : ప్రధాన కార్యదర్శి భరణి



సికింద్రాబాద్ నేచర్ న్యూస్‌బీ కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సికింద్రాబాద్ జోనల్ ప్రధాన కార్యదర్శి భరణి డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ రైల్ నిలయం ఎదురుగా ఎన్ ఎఫ్ ఐ ఆర్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా జోనల్ అద్యక్షుడు ప్రభాకర్ అంద్రూస్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఒకవైపు ప్రైవేటీకరణ, మరొకవైపు కార్పోరేటికరణ పేరుతో కార్మిక వ్యతిరేక విధానాలు అమలుపరుస్తుందని ఆరోపించారు. కాబట్టి కార్మికులందరూ ఈ యొక్క విధానాలను అర్థం చేసుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ షాక్‌తో వివాహిత మృతి



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మిషన్ భగీరథ నీళ్లు పడుతుండగా కరెంట్ షాక్ తగిలి వివాహిత మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై పరశురాం తెలిపిన వివరాల ప్రకారం చెప్యాల గ్రామానికి చెందిన మత్రిపల్లి రేఖ తన యొక్క కూతురు శ్రద్ధ మరియు కొడుకు ముఖేష్ లతో చిట్యాల గ్రామంలోని తన యొక్క తమ్ముని ఇంట్లో నివాసం ఉంటుంది అయితే గురువారం రోజున ఉదయం సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో మిషన్ భగీరథ నీళ్లు వస్తుండగా మోటారు పంపు స్విచ్ వేసి పైపును సర్దే క్రమంలో మోటార్ ద్వారా కరెంటు పాసై షాక్ తగిలి బోర్లో మోటార్ పై పడటంతో ఆమె గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఆమె యొక్క కూతురు శ్రద్ధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మూడు నెలల క్రితం మత్రిపల్లి రేఖ యొక్క భర్త బ్రెయిన్ స్ట్రోక్తో మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాధలు అయ్యారు దీనితో గ్రామంలోని వాసులంతా అనాధలైన ఆ పిల్లలను చూసి కన్నీరు మెన్నూరు అవుతున్నారు.

## పంటల వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : వానకాలం పంటల వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామకృష్ణ అన్నారు. దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో గురువారం పంటల వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఓ రామకృష్ణ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సర్వేనెంబర్ వారిగా అన్ని రకముల పంటలు పత్తి వరి మొక్కజొన్న కంది పెసర ఇతర పంటల వివరాలు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. పంటల వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం పంటలకు కల్పించే మద్దతు ధరకు మార్కెట్లో విక్రయించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. రైతులు గ్రామ ఏ ఈ ఓల వద్దకు వెళ్లి పంటల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ అనూష రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



చేర్యాల, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు చేర్యాల పట్టణంలో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ,ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చేర్యాల పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో పల్లా అభిమానులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గదరాజు యాదగిరి, మాజీ సర్పంచ్ ఏనుగుల దుర్గయ్య నాయకులు బండమీది కర్నాకర్, బొంగరం జితేందర్ రెడ్డి, ప్రజ్ఞపురం నర్సింహులు,శ్రీధర్, సురేందర్, జనార్ధన్ పాల్గొన్నారు.

# డిమాండ్ డే సందర్భంగా సీఐటీయూ ధర్నా

## కార్మిక వ్యతిరేక 4లేబర్ కొడ్లను రద్దు చేయాలి



దుబ్బాక మేజర్ న్యూస్: అఖిల భారత సీఐటీయూ డిమాండ్స్ డే సందర్భంగా దుబ్బాక మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని,గత పదేళ్ళుగా సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్ళీ కుట్రలు చేస్తుందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని, సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణ వేలానికి పూనుకున్నదని విమర్శించారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని గతంలో పార్లమెంట్లో ఆమోదించుకున్న 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేయాలని, ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26,000/- నిర్ణయించాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిజెపి బాటలోనే పయనిస్తున్నదని,కార్మిక వ్యతిరేక విధానాలనే అవలంభిస్తున్నదని అన్నారు.ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లలో పనిచేస్తున్న కార్మికులకు కొత్త జీఓలను విడుదల చేసింది. కానీ ఆ జీఓలలో ఒక్క పైసా కూడా వేతనం పెంచలేదని,మోడీ ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను ఆశా వర్కర్లకు నష్టదాయకమని, బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పరీక్షలను పెట్టకుండా నిరాకరించాయని మన రాష్ట్రంలో మాత్రం గత 15 నుండి 20 సం?లుగా పనిచేస్తున్న ఆశాలకు వయోపరిమితి దాటిన అంగన్వాడీ టీచర్లను, ఆయాలను నామమాత్రం పరీక్షలు నిర్వహిస్తామని నిర్ణయించడం అన్యాయం అన్నారు.తక్కువ బెనిఫిట్స్ ఇచ్చి ఇంటికి పంపుతున్నారని విమర్శించారు. కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో రాజు, మంజుల, శ్యామల, భారతి, అనిత, లత, వసుందర తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా హరిప్రసాద్ సేవలు మరువలేనివి



మద్దూరు/మేజర్ న్యూస్ : మండలంలోని లద్నూర్, ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా హరి ప్రసాద్ చేసిన సేవలు మరువలేనివని. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి రవీందర్ అన్నారు. గురువారం హరిప్రసాద్ వీడ్కోలు సమావేశాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, బదిలీపై వెళ్లిన హరిప్రసాద్ ను శాలువా ,మెమొంటో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, మాట్లాడుతూ లద్నూరు పాఠశాల అభివృద్ధికి హరి ప్రసాద్, ఎంతో కృషి చేశారని. 9 సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యాబుద్ధులు నేర్పించారని ఆయన తెలిపారు. హరి ప్రసాద్ మాట్లాడుతూ తను పాఠశాలకు వచ్చినప్పుడు పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో తనను డిప్టేషన్పై ఏ స్కూల్ నుంచి వచ్చాను అదే స్కూలుకు పంపించారని ఆయన తెలిపారు. అప్పుడే నిర్ణయించుకున్నారని. పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు గ్రామస్తుల సహకారంతో ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రైవేటు పాఠశాలల బస్సులు రాకుండా చేసి గ్రామంలో పాఠశాలలో 150 మందికి పైగా విద్యార్థులు వచ్చే విధంగా కృషి చేశానని ఆయన తెలిపారు. తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తుల, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ల సహకారం మరువలేనిదని ఆయన తెలిపారు. తొమ్మిది సంవత్సరాలు ఇక్కడ పనిచేసే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గౌరిగే శారద, రేబర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వరదరాజు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ అన్నోజ్ భాస్కర్, ఉపాధ్యాయులు కే ప్రతాప్, కే ఉపేందర్, సిహెచ్ విష్ణుమూర్తి, సి ఆర్ పి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర మంత్రి సంజయ్ జన్మదిన వేడుకలు




బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బీజేపీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ,పార్టీ నాయకులు బుర్ర మల్లేశం,దొమ్మాటి రాములు,గైని రాజు,కొత్తపేట రామచంద్రం,పట్టణాధ్యక్షుడు సంగ రవి,వడ్లూరు శ్రీను,యువ మోర్చా నాయకుడు గంప రవికుమార్,శీలం వెంకటేష్, పులి శ్రీకాంత్,గంగుల ఎల్లం, గాజ రవి,బుర్ర కిషన్,బొనగం నరేష్,సంపత్,వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శిగా జంజీరాల విజయ్ కుమార్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శిగా నియమితులైన జంజీరాల విజయ్ కుమార్. ఆయన మాట్లాడుతూ ఆయన నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు కొప్పరి వెంకట హరిహర కిషన్, జిల్లా గౌరవ అధ్యక్షులు గోంట్యాల పందరి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ అశోక్ మరియు జిల్లా సంఘం నాయకులకు అందరికీ ఆయన ధన్యవాదములు తెలుపడం జరిగింది. పద్మశాలి సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమితులైనదుకు ఆయనను ఆయన మిత్రులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సారా కృష్ణ ఆంజనేయులు యాదవ్, చిరంజీ బాలు తదితరులు పాల్గొన్నారు.

# డి సంజయ్ జన్మదినం సందర్భంగా బిజెపి రక్తదాన శిబిరం



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : స్థానిక పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 53వ జన్మదినం పురస్కరించుకొని గురువారం హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు నిర్వహించారు. బిజెపి హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 40 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ సాధారణ కార్పొరేటర్ స్థాయి నుండి అలుపెరుగని పోరాటం చేస్తూ రెండుసార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం హర్షనీయమని ఇది బిజెపిలోని ప్రతి కార్యకర్తకు మార్గదర్శనమని కొనియాడారు. జన్మదిన సందర్భంగా దుర్గ అమ్మవారు వారికి ఆయురారోగ్యాలను, శక్తిని ప్రసాదించాలని కరీంనగర్ పార్లమెంట్ తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంత అభివృద్ధిపై వారికి ప్రత్యేక శ్రద్ధ ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అసెంబ్లీ ప్రభరి గుజ్జ సత్యనారాయణ రావు, కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి కోకన్వీనర్ వేణుగోపాలరావు, హన్మకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట స్వరూప, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, వివిధ మండల పార్టీల అధ్యక్షులు రాజేంద్రప్రసాద్,రామంచ మహేందర్ రెడ్డి, కందుల శ్రీనివాస్ రెడ్డి, పైడిపల్లి శ్రీనివాస్, పృథ్వీరాజ్, చిరంజీవి మాజీ పట్టణ అధ్యక్షులు శంకర్ బాబు, వీరాచారి, సీనియర్ నాయకులు కొత్తపల్లి అశోక్, చిన్నబోయిన రవీందర్, అనంతస్వామి, పిల్లి నర్సయ్య, హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు తగరం లక్ష్మణ్, రాయకుంట చందు, పట్టణ ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, భోగ మహేశ్వర్, గాదాసు రాంప్రసాద్, వడ్డెపల్లి లక్ష్మయ్య, మల్లం ప్రశాంత్ మహిళా మోర్చా జిల్లా నాయకురాలు శారదా బిజెవైఎం పట్టణాధ్యక్షుడు పోలోజు రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఎర్రోజు సాయికృష్ణ, భూశంకరాచారి, బొడిగె వెంకటేష్, నారోజు నరేష్, ఆశాదాపు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు రాజేష్ రాంరెడ్డి, పూదరి శ్రీనివాస్, రమేష్, అనిత వివిధ మండలాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : సిద్దిపేటలో న్యాయవాది రవిపై దాడికి పాల్పడిన సిద్దిపేట టూటౌన్ ఏఎస్ఐ ఉమారెడ్డి, స్థానిక సీఐని సస్పెండ్ చేసి కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీమోహన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సిద్దిపేటలో న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి బార్ అసోసియేషన్ అధ్వర్యంలో విధులను బహిష్కరించారు. అనంతరం పోలీసులకు వ్యతిరేకంగా న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్నోజు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జూమ్ లాల్, న్యాయవాదులు యాల్ల శ్రీనివాస్ రెడ్డి, చిత్తారి హన్మయ్య, సంపత్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ స్టేడియం నందు ఈవీఎం స్ట్రాంగ్ రూమును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ మెదక్ స్టేడియం నందు ఈవీఎం స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్ రూమ్ రిజిస్టర్ను పరిశీలించారు అనంతరం అధికారులకు పలు సూచనలు చేస్తూ సీసీటీవీ ల పర్యవేక్షణ, సెక్యూరిటీ పగడ్బందీగా నిర్వహించాలని మెదక్ నర్సాపూర్ నియోజకవర్గాలకు సంబంధించి కంట్రోల్ యూనిట్ ,బ్యాలెట్ యూనిట్స్ భద్రపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి తాసిల్దార్ శ్రీనివాసరావు సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలను అతిక్రమించిన ఆజాద్ ఇంజనీరింగ్ పరిశ్రమ యజమాన్యం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం మంగంపేట గ్రామంలోని 55 సర్వే నెంబర్ లో గల మంగంపేట గ్రామం నుండి ఉట్ల గ్రామం వరకు గల లింకు రోడ్డును హిటాచి పెట్టి రోడ్డును ధ్వంసం చేస్తుండడంతో సమాచారం తెలుసుకున్న గ్రామ ప్రజలు అక్కడికి వచ్చి ధ్వంసం చేసిన రోడ్డును మళ్లీ అదే హిటాచి తో మరమ్మత్తు చేపించడం జరిగింది. ఈ విషయం పై ఎంపీడిఓ కి గ్రామస్తులు తెలపగా వారు వెంటనే వచ్చి రోడ్డును పరిశీలించి ఈ విషయంపై పరిశ్రమ యజమాన్యంపై తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

# ప్రపంచ జనాభా దినోత్సవం




మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని లద్నూర్ గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ స్టువర్ట్ సన్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ స్టువర్ట్ సన్ మాట్లాడుతూ నేడు ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని గురువారం లద్నూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు మగ ఆడపిల్లలను సమానంగా చదివించి అన్ని రకాలుగా వారికి చేయూతను అందించాలన్నారు. అర్హులైన దంపతులందరూ కుటుంబాన్నియంత్రణ తాత్కాలిక పద్ధతులను పాటించాలన్నారు. దానిద్వారా జనాభా నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసమే మొక్కలు



బెజ్జంకిసూర్యన్యూస్: నాటిన ప్రతి మొక్క భవిష్యత్తు తరాలకు ఉపయోగపడుతుందని మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరు తీసుకోవాలని బెజ్జంకి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్ అన్నారు. గురువారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గడం,వర్షాలు కురవడం, ఆక్సిజన్ పెరగడం లాంటి ప్రయోజనాలు ఉన్నాయని విద్యార్థులకు తెలిపారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంపై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించి.విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారోజు శంకరాచారి,శ్రీవిద్య, ధనలక్ష్మి,విఓ లత,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయికోడ్ ఎస్సైగా పీ కిష్టయ్య



రాయికోడ్, మేజర్ న్యూస్; రాయికోడ్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా కృష్ణయ్య గురువారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు అంతకుముందు పనిచేసిన ఎస్ఐ వెంకటరెడ్డి జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సిర్గాపూర్ మండలానికి కీ వెళ్లడం జరిగింది వారి స్థానంలో పి కిష్టయ్య రాయికోడ్ ఎస్సైగా నియమితులయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం తన వంతు కృషి చేస్తానని ఎస్సై పి కిష్టయ్య తెలిపారు

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తి రిమాండ్

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ ఎల్ శీను గురువారం ప్రకటనలో తెలిపారు. కొద్దిరోజుల క్రితం మండలంలోని ఒక మైనర్ బాలికను వరంగల్ జిల్లా గీసుకొండ మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొండిపోవు మదన్ బాబు అనే వ్యక్తి అరెస్టు చేసి అత్యాచారానికి పాల్పడినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద అరెస్టు చేసే రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## అంకుర హాస్పిటల్‌ను ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహా

### శిశు సంరక్షణ ఆసుపత్రిని ప్రారంభించిన అంకుర హాస్పిటల్, గైనకాలజీ పీడియాట్రిక్ కేర్ అందించడానికి కట్టుబడి ఉంది



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ ప్రతినిధి: మహిళ శిశు సంరక్షణ ఆసుపత్రుల యొక్క ప్రముఖ విశ్వసనీయ చైన్ అంకుర హాస్పిటల్, హైదరాబాద్ నగరంలోని కూకట్పల్లిలో తమ నూతన 120 పడకల హాస్పిటల్ ను ప్రారంభించింది. ఈ హాస్పిటల్ ను తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య,కుటుంబ సంక్షేమ,శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజ నరసింహ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు.కూకట్పల్లిలో మహిళలు,పిల్లలకు అత్యున్నతమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో ఈ అత్యాధునిక సదుపాయం ఒక ముఖ్యమైన ముందడుగు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళల,శిశు ఆరోగ్య సంరక్షణలో కొత్త బెంచ్మార్క్లను నెలకొల్పినందుకు తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఎంతో మంది రోగుల ప్రాణాలను కాపాడినందుకు అంకుర హాస్పిటల్స్ను ప్రశంసించారు.వీరు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఒక దశాబ్దానికి పైగా అంకితమైన ఆరోగ్య సంరక్షణ సేవలతో, అంకుర హాస్పిటల్ మహిళలు, పిల్లలకు ప్రత్యేక ఆరోగ్య సంరక్షణలను అందించటంలో విశ్వసనీయ పేరుగా ఉద్భవించింది. ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్స్ ఫర్ వుమెన్ అండ్ చిల్డ్రన్ 9యం బై అంకుర హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ వున్నం మాట్లాడుతూ, నేడు అంకుర దేశవ్యాప్తంగా తమ రెక్కలను విస్తరించింది,అయితే హైదరాబాద్ నగరంలోని కెపిహెచ్బి లో మేము కార్యకలాపాలు ప్రారంభించాము.మహిళలు, పిల్లలకు విశ్వసనీయమైన పొరుగు ఆసుపత్రిగా ఉండాలనే ఉద్దేశ్యంతో మేము దీనిని ప్రారంభించామన్నారు. అంకురను ఎంచుకునే కుటుంబాల విశ్వాసమే మమ్మల్ని ఇంత దూరం తీసుకువచ్చింది. ఇది మాకు గొప్ప మైలురాయి. వెనక్కి తిరిగి చూసుకుంటే నేడు, మేము, కూకట్పల్లిలోని కొత్త ప్రదేశంలో మరింత పెద్ద కేంద్రంను మరింత అధునాతన సంరక్షణతో తిరిగి ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయులు,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,కూకట్పల్లి ఎమ్మెల్యే, మాధవరం కృష్ణారావు,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాచర్ల జూలకంటి బ్రహ్మానందరెడ్డి,మాధవరం రోజా దేవి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. మహిళలు, పిల్లలకు అత్యున్నత స్థాయిలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణను అందించడానికి అంకుర హాస్పిటల్ కట్టుబడి ఉంది, వైద్య రంగంలో విశ్వాసం శ్రేష్ఠతకు ఇది తోడ్పడుతుంది. భారతదేశ వ్యాప్తంగా కార్యకలాపాల నిర్వహణతో, అంకుర 9యం బై అంకుర తో ,ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఒడిశాలో 14ప్రపంచ స్థాయి కేంద్రాలను కలిగి ఉంది. లక్షలాది మంది విశ్వసించే అంకుర,ఇప్పుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిగా సన్నద్ధమైన, డిజిటలైజ్డ్ సెంటర్గా అభివృద్ధి చెందింది, అన్ని వయసుల మహిళలు పిల్లలకు సంబంధించిన పూర్తి ఆరోగ్య సంరక్షణ అవసరాలకు తగినట్లుగా సమగ్ర సంరక్షణను అందిస్తుంది.కొత్తగా ప్రారంభించబడిన హాస్పిటల్ ఆకట్టుకునే రరీతిలో 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, అసాధారణమైన వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉన్న అంకుర తమ నిబద్ధతను కొనసాగిస్తుంది. 2011లో ప్రారంభమైనప్పటి నుండి, కెపిఎచ్ బి లోని అంకుర హాస్పిటల్, మహిళలు, పిల్లలకు అధిక-నాణ్యత ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోంది. లెవెల్ ఐఐఐ ఎన్ఐసియూ,పిఐ సియూ ఆధునిక, సౌకర్యవంతమైన బర్తింగ్ సూట్లు 24 గంటలూ అత్యవసర సంరక్షణ తో సహా ,సరికొత్త సాంకేతికతను హాస్పిటల్ కలిగి వుంది. అదనంగా, ఇది ప్రత్యేకమైన అంబులెన్స్ సేవ నిపుణులైన శిశువైద్యులు, ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్టు మహిళలు,పిల్లల కోసం పీడియాట్రిక్ రుమటాలజీ, ఇమ్యునాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ,హెమటాలజీ, ఆర్థోపెడిక్స్ ఎండోక్రినాలజీ వంటి అరుదైన స్పెషాలిటీస్ కవర్ చేసే వివిధ సూపర్ స్పెషలిస్టు బృందాన్ని సైతం కలిగి ఉంది. దేశవ్యాప్తంగా ఎన్ఐసియూ ,పీడియాట్రిక్ సర్జరీ, పీడియాట్రిక్ యూరాలజీలో అధిక విజయాలను సాధించటం ద్వారా అంకుర గుర్తింపు పొందింది.విశాలమైన చిన్నారులకు అనుకూలమైన ఇంటీరియర్లు కలిగిన కొత్త కూకట్పల్లి సెంటర్, సౌకర్యవంతమైన వాతావరణంలో అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణను అందుకోవడానికి మహిళలు, పిల్లలకు అనువైన ప్రదేశం.గర్భిణీ స్త్రీలు విలాసవంతమైన సౌకర్య వంతమైన బర్తింగ్ సూట్లు, అధునాతన ఔషధ సంరక్షణ అధిక-నాణ్యత గల ప్రినాటల్ పెరినాటల్ కేర్లను పొందవచ్చు. ముఖ్యంగా,ఈ కేంద్రం వాటర్ బర్తింగ్ ను అందిస్తుంది,సహజమైన నొప్పి లేకుండా ప్రసవించే పద్ధతి ఇది. నొప్పిలేకుండా ప్రసవం, సహజ ప్రసవం, సిజేరియన్ విభాగాలు వంటి ఇతర ప్రసవ ఎంపికలతో పాటు, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా నిపుణుల సంరక్షణ అందించబడుతుంది.

## దుబే కాలనీలో నీటి ఎద్దడి....

## పట్టించుకోని జలమండలి అధికారులు

### ఎన్ని ఫిర్యాదులు చేసినా చలనం కరవు



చందానగర్,మేజర్ న్యూస్ : దుబే కాలనీ నీటి ఎద్దడితో అల్లాడుతోంది. పూర్తి లో ప్రెషర్ తో వాటర్ సప్లై అవుతుండడంతో.. కాలనీవాసుల కనీస అవసరాలు తీర్చుకునేందుకు కూడా నీరు సరిపోయేన్ని రావడం లేదు. దుబే కాలనీలో సుమారు 2 వేల వరకు జనాభా ఉంటుంది. అయితే ఇంత జనాభా ఉన్నప్పటికీ..వీరికి సరిపడ నీటిని సరఫరా చేయడంలో జలమండలి అధికారులు దారుణంగా విఫలమవుతున్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతమైన దుబే కాలనీకి అవసరమైన మేర వాటర్ సప్లై చేసే విషయంలో జలమండలి అధికారులు అస్సలు దృష్టి సారించడం లేదు. నీటి సరఫరా సమయాన్ని అధికారులు తగ్గించేస్తున్నారు. దీంతో పాటు తక్కువ ప్రెషర్తో నీటిని విడుదల చేస్తున్నారు. ఇదే విషయంపై ఎన్నిసార్లు జలమండలి అధికారులకు పిర్యాదులు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫలితంగా తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దుబే కాలనీకి సంబంధించిన నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

## సహృదయ వృద్ధాశ్రమానికి

## చిమ్మపూడి ఫౌండేషన్ చేయూత




కూకట్ పల్లి మేజర్ న్యూస్, కెపిహెచ్బి కాలనీ తొమ్మిదవ ఫేజ్ సహృదయ వృద్ధాశ్రమానికి చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవసేవే మాధవ సేవ కార్యక్రమంలో భాగంగా నిత్యావసర వస్తువుల ను ఆశ్రమ ఇంచార్జి హకీమ్, నస్రీన్ కి, ఫౌండేషన్ కార్య దర్శి అప్పాజీ శ్రీనివాస్ అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమం ఈ వారం లో సుమారు 60 ప్రదేశాలలో జరుగుతాయి.వృద్ధులను, దివ్యాంగులను, అనాథలకు కొంతవ రకు చేయూత ను ఇవ్వాలని సంకల్పంతో శివకార్గము చేస్తున్నమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్ర్యమంలో అధ్యక్షులు శ్రీ రామ మూర్తి, ఉపాధ్యక్షులు రవి కుమార్, కోశాధికారి అరుణ్.కుమార్ పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

## ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలి : జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వర్షాకాలం నేపథ్యంలో ప్రజారోగ్యంపై శ్రద్ధ వహించాలని వ్యాధులు ప్రబలకుండా చూడాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్రెడ్డి సూచించారు. అత్యంత ప్రధానంగా ఈ సీజన్లో డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు పటిష్టమైన చర్యలను చేపట్టాలని పారిశుద్ధ్య ఎంటమాలజీ సహా అనుబంధ విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. డెంగ్యూ వ్యాధి నివారణపై జోనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని జడ్సీ ఉపేందర్రెడ్డి గురువారం తన ఛాంబర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిళ్లలో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయటంతో పాటు తగు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ప్రభుత్వేతర విద్యాసంస్థలలోనూ విస్తృత ప్రచారం చేపట్టాలని జడ్సీ సూచించారు. వర్షపు , మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని, అలాంటి వాటి నివారణకు యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలన్నారు. సెల్లార్లు, వర్షపు నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి తక్షణమే ఎంటమాలజీ సిబ్బందికి సమాచారం అందించాలని, దోమల వ్యాప్తి నివారణకు తగు ఫాగింగ్తో పాటు సంబంధిత చర్యలను నిర్లక్ష్యం చేయవద్దని జడ్సీ ఉపేందర్రెడ్డి స్పష్టం చేసారు. బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రయివేటు దవాఖానలను డీసీలు, వైద్యాధికారులు , ఏఈలు , సందర్శిస్తూ జ్వరం కేసుల నమోదుపై ఆరా తీయాలని ఆదేశించారు. సీజన్ ముగిసే వరకు క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండి డెంగ్యూ నివారణ చర్యలను అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు సైతం డెంగ్యూ వ్యాప్తి చెందే కారణాల పట్ల అప్రమత్తంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని జడ్సీ ఉపేందర్రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీలు రజనీకాంతడ్డి, వంశీకృష్ణ, సురేష్, నాయక్, వైద్యాధికారులు , డీపీఓలు, ఎంటమాలజీ విభాగం, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



యోగి గానం: ఉదయచంద్ర యోగి(భద్రాద్రి) ఆధ్వర్యంలో ఘంటసాల భక్తి,లలిత,విషాద, యుగళ గీతాలాపన తో పాటు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది.యోగి శిష్యబృందం పాల్గొన్నారు.
**-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## శ్రీరామ్ నగర్ కాలనీ అభివృద్ధికి అసోసియేషన్ కృషి : చాంద్ పాషా

కొండాపూర్ ,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ లో తలెత్తిన పలు సమస్యలను కాలనీ అసోసియేషన్ పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం అభినందనీయమని అసోసియేషన్ గౌరవ సలహాదారు చాంద్ పాషా అభినందించారు. కాలనీలో స్కూల్ బస్సుల రాకపోకలకు ఇబ్బందిగా మారిన ర్యాంపులను తొలగించడంతో పాటు డ్రైనేజీ సమస్యలు, వర్షపు నీరు నిల్వకుండా పలు ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ చర్యలు తీసుకుంది. కాలనీ అభివృద్ధిలో అసోసియేషన్ కీలకంగా వ్యవహరిస్తూ, ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలవడం హర్షణీయమన్నారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ఇతర సభ్యులు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.



## న్యాయవాదులపై దాడికి నిరసనగా విధులను బహిష్కరించిన నాంపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు

### న్యాయవాదుల రక్షణకు అనుకూలంగా కేంద్రం ప్రత్యేక చట్టంను రూపొందించాలి : పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు



సోమాజిగూడ/ మేజర్ న్యూస్: విది నిర్వహణ లో బాగంగా సిద్దిపేట న్యాయవాది రవి కుమార్ అనే న్యాయవాది పై సిద్దిపేట పోలిస్ స్టేషన్ కి చెందిన ఏ.ఎస్.ఐ ఉమా రెడ్డి అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయరిచారు . ఈ విషయం ను ఖండిస్తూ న్యాయవాదుల రక్షణ గా కేంద్రం ప్రత్యేక చట్టం ను రూపొందించాలి అని కోరుతూ , న్యాయవాది రవి కుమార్ పై చేసిన దాడిని ఖండిస్తూ నాంపల్లి క్రిమినల్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించారు. దాడి నీ ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. న్యాయ వాదుల పై రోజు రోజూ కు పెరుగుతున్న దాడులకు రక్షణ గా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే తేవాలని ,న్యాయవాదుల కు రక్షణగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ వర్ధన్ రెడ్డి , తెలంగాణా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు జితేందర్ రెడ్డి లు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ న్యాయవ్యవస్థ లో బాధితుల కు న్యాయం అందించే కర్తవ్య నిర్వహణలో ముందు వరుసలో న్యాయవాదులు పై దాడులు జరిగితే ఇక సామాన్య ప్రజలకు న్యాయం అందించే దేవరని ప్రశ్నించారు. న్యాయవాదుల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం లో నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ కోశాధికారి రామంజనేయులు, సీనియర్ న్యాయవాదులు రాజీ రెడ్డి ,నాగేందర్ ,హనీఫ్ ఖాన్ , నరేంద్ర నాథ్ , గంపా వెంకటేశం ,అమర్ గుప్త,శేఖర్ ,రామాంజనేయులు, కవిత, ఆసిఫ్ , జక్కుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## రెయిన్ బజార్ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::యాకుత్ వురా నియోజకవర్గం పరిధిలోని రెయిన్ బజార్ డివిజన్లో పలు కాలనీలలో బస్తేలలో స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ కొనసాగుతున్న అభివృఎద్ధి పనులను పరిశీలించారు. డివిజన్ లోని కాలనీ బస్తే వాసులతో మామఖ్యమై డివిజన్లోని సమస్యలపై ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మీ గొంతులను వినడం మరియు మెరుగైన అభివృఎద్ధి పనుల కోసం కలిసి పనిచేయడం ఎంఐఎం పార్టీ యొక్క గుర్తింపు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బజార్ కార్పొరేటర్ వాషయ్ ఉద్దీన్,జిహెచ్ఎంసి అధికారులు,వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖఃసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృఎద్ధిగా పండాలని కోరుకున్నారు. శాంతియుత వాతావరణంలో బోనాల ఉత్సవాలను జరువుకోవాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం ఆషాడ మాస వారాహి నవరాత్రులులలో భాగంగా 6వ రోజు ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

### వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపర్యారణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి



వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ పార్క్‌లో అధికారులు, కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రేమ్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, రాజేందర్, కొలన్ శ్రీనివాస్‌రావు, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదు :ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణా రావు, స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధికారులతో కలసి ఫతేనగర్ డివిజన్ లోని జింకలవాడ ప్రభాకర్ రెడ్డి నగర్ బస్తీ సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి నగర్ జింకలవాడ సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని అన్నారు. ఇట్టి భూమిని సర్వే చేయించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయమని, ఈ ప్రభుత్వ భూమి నందు బౌండరీలు పెట్టాల్సిందిగా ఎమ్మార్వో, ఆర్ఐ లకు ఆదేశించారు.

## జన రంజకంగా శ్రీ మద్ భగవద్గీత ప్రవచనం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార



పరిషత్ హైదరాబాద్, వనస్థలిపురం భక్త సమాజం వారి సమర్పణలో గురువారం సాయంత్రం ఎన్జీఓస్‌కాలనీ శ్రీ శివ మార్కండేయ దేవాలయంలో శ్రీ మద్ భగవద్గీత ప్రవచనం జనరంజకంగా సాగింది. ప్రవచన కర్త వద్దిరాజు జనార్దన్ రావు చే నిర్వహించిన ప్రవచన కార్యక్రమం జనరంజకంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

## 'రన్నింగ్ బస్సులు వద్దు.. ఆర్టీసీకి కాస్తా బ్రేకులు వేయండి ప్లీజ్..'

### నగర ప్రజల వేడుకోలు..!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గృహలక్ష్మి ఆర్టీసీ జీరో టిక్కెట్ ఇవ్వడంతో ఫ్రీబస్‌తో మహిళలు సంబరపడ్తున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇదో అపూర్వ పథకమని చెప్పవచ్చు.నగరంలో బస్సులు రన్నింగ్‌లోనే ఉండటం సహజమే.బస్‌స్టాప్స్‌లో సైతం రన్నింగ్ లో ఉంటున్నాయి. కానీ ఫ్రీబస్ వల్ల మహిళలు వెనుక డోర్ నుండి ఎక్కడం, దిగడం చేస్తున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు అవుతున్నాయి. వెనుక నుండి బస్ ఎక్కవద్దు, దిగవద్దని చెప్పినా మహిళలు తమ పనుల ఆత్రంలో బస్ ఎక్కుతున్నారు దిగుతున్నారు. ఆర్టీసీ వారు డోర్ల వద్ద పురుషులు, స్త్రీలు అని బొమ్మలు వేసినా మార్పు రావడం లేదు. ఫ్రీటిక్కెట్ వల్ల తరచూ బస్‌లో జరిగే గొడవల నివారణకు, బస్సు సిబ్బందిపై దాడులు జరుగున్న నేపథ్యంలో ఆర్టీసీ కఠినంగా వ్యవహరిస్తుంది. సిబ్బందిపై దాడులు వద్దు -అని బోర్డులు పెట్టారు బస్సులో.పురుషాధిక్యసమాజం కావడం వల్ల ఫ్రీగా బస్సుల్లో మహిళలు ప్రయాణం చేస్తుంటే పురుషులు కొందరు కామెంట్ చేస్తూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది మన సమాజంలో మార్చుకోవాల్సిన అంశంగా ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉంది.ఇది చాలా కీలకం, కొందరు డ్రైవర్లు, కండక్టర్లు కూడా అసహనానికి గురికావడం కన్పిస్తుంది. ఇది మారాల్సిన అవసరం ఉంది. బస్సుల్లో ఫ్రీటిక్కెట్ దృష్ట్యామ బస్సు లో సీట్ల అమరికను మార్చారు. ఇది ఆహ్వానించదగ్గ పరిణామమే. కానీ బస్ ఎక్కే మహిళల కోసం తప్పకా బస్సులు తమ సహజమైన ' స్లో రన్నింగ్'-అలవాటును మార్చుకోవాల్సి ఉంటుందని నగర ప్రజలు సూచిస్తున్నారు. 'రన్నింగ్‌కు బ్రేకులు వేయండీ డ్రైవర్ గారూ' -అంటూ ప్రజలు వేడుకుంటున్నారు.

## రాష్ట్ర డిజిపిని కలిసిన ఆప్ నేత డాక్టర్ దిడ్డి సుధాకర్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించిన పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాలోతు సురేష్ ను తీవ్రంగా కొట్టిన తోరూర్ ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఆప్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం డిజిపిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... తమ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు మాలోతు సురేష్ ను విచక్షణ రహితంగా కొట్టడం నేరమని అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యేని ప్రశ్నిస్తే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం స్వేచ్ఛ హక్కును హరించడమే అవుతుందని అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర డిజిపి దర్యాప్తు జరిపి తొర్రూరు ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: మూసారాంబాగ్ డివిజన్లోని గడ్డినారం మురికివాడలో నూతన సీసీ రోడ్ పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి. రాబోయే బోనాల పండుగ సందర్భంగా డివిజన్లోని దేవాలయాల వద్ద పారిశుద్ధ సిబ్బంది తో కలిసి చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. బోనాల పండుగ లోవు సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రణాళికతో పూర్తిచేయాలని అధికారులను కాంట్రాక్టర్ ను సూచించారు...



**పుస్తకావిష్కరణ** కోటిపల్లిసుబ్బారావు రచించిన శకున శాస్త్ర సర్వస్వము,శకునాలు వాటి ఫలితాలు-పుస్తకావిష్కరణ త్యాగరాయగానసభలో తెలుగురథం అధ్యక్షులు కొంపెల్లశర్మ ఆధ్వర్యంలో జరిగింది. సోమంచి సత్యనారాయణ,కళావీఎస్‌జనార్ధన ప్రమూర్తి, దానసూర్యనారాయణ,నూనెవెంకటయ్య, రచయిత సుబ్బారావులు ఈ వేడుకలో పాల్గొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ...**

# నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చట్టరీత్యా నేరం

- మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే.
- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు.
- హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేశ్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని, చలానాలను తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్లు ట్యాంపరింగ్ చేయవద్దని అలా చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేశ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని మల్లె చెట్టు చౌరస్తాలో గురువారం పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పేపర్ లేకుండా నడుపుతున్న వాహనాదారులను ఆయన తనిఖీ చేశారు. ఆనంతరం ఎస్ఐ తోట మహేశ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై, చలానాలు తప్పించుకునేందుకు వాహనాల నెంబర్ ప్లేట్లను వంచేసి, మాస్కులు తగిలించేసి, నెంబర్ సరిగా కనిపించకుండా ట్యాంపరింగ్ చేయడం, ఇలా చేస్తే కఠిన చర్యలు చేపడుతామన్నారు. నేరం చేసిన వారు తమ వాహనాలను గుర్తించకుండా నెంబర్ ప్లేట్లను ట్యాంపరింగ్ చేస్తుంటారని, సీసీ కెమెరాలకు దొరకకుండా వాహనాలను గుర్తించకుండా తప్పించుకునేందుకు యత్నిస్తుంటారని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ లను ధరించాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది హెల్మెట్ లేకపోవడం వల్లనే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కారులో ప్రయాణించినపుడు సీటు బెల్ట్ ధరించాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే జైలుశిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడిపే వారు అమాయకుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే మొదటిసారిగా కేసులు నమోదు చేస్తామని, మరోమారు పట్టుబడితే మైనర్ తల్లిదండ్రులు, వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. రోడ్డు పై ప్రమాదాలను నివారించడానికి చిరు వ్యాపారులు రోడ్డుపై కూరగాయలు అమ్మరాదని ఆయన సూచించారు. పోలీసులు ఎప్పుడూ పౌరసమాజానికి మంచి స్నేహితులని, మంచి చేసిన వారికి అండగా ఉంటూ చెడు చేసిన వారికి కచ్చితంగా శిక్ష ఉంటుందన్నారు.

# ఫ్లిప్ కార్డ్ అధ్వర్యంలో ఆరోగ్య శిబిరం



గుమ్మడిదల మేజర్ న్యూస్:బొంతపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఫ్లిప్ కార్ట్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ కీర్తన,అక్షిల్యా వైద్య బృందంచే ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ ఫ్లిప్ కార్డ్ వారు మారుమూల పల్లెలను ఎంపిక చేసుకోని పేద బీద బడుగు బలహీన వర్గాల వారికి సామాన్యులకు సైతం వైద్య సేవలు అందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు.ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు కార్యక్రమంలో బీపీ,షుగర్,థైరాయిడ్,దంత పరీక్షలు,కాళ్ల నొప్పులు,కీళ్ల నొప్పులు , చర్మవ్యాధులు , గర్భకోశ వ్యాధులు,సీజనల్ వ్యాధులు , పరీక్షలు జరిపి వాటికి సంభందించిన మందులను ఉచితముగా పంపిణి చేస్తున్నందుకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ నాయకులు సురభి నాగేందర్ గౌడ్,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,ఆలేటి సంజీవరెడ్డి,సద్ది విజయభాస్కర్ రెడ్డి,పొన్న బోయిన లక్ష్మీనారాయణ , శ్రీచూర్ణం చక్రపాణి,సురభి వినోద్ గౌడ్, సురభి, నాగేష్ గౌడ్ ,రాంప్రసాద్ గౌడ్,మల్లన్న శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి రెడ్డి,ముద్దంగుల గోపాల్ తదీ తరులు పాల్గోన్నారు

# రహదారి సమస్య విషయంలో ప్రజల సౌకర్యార్థం అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

- ఐసిడిఎస్ ఉద్యోగులు సమయపాలన పాటించాలి
- బాలల సదనం విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలి.
- మెదక్ పట్టణంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు
- మెదక్ పట్టణంలో 8వ ,9వ వార్డు
- పోస్టల్ డిపార్ట్మెంట్ వెనుక భాగంలో రహదారి సమస్యను పరిష్కరించిన అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం మెదక్ పట్టణంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు ముందుగా 08,09 వార్డు వద్ద పోస్టల్ డిపార్ట్మెంట్, క్వార్టర్స్ ప్రజల రహదారి సమస్యను సంబంధిత మున్సిపల్ కమిషనర్ పోస్టర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచన చేస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా రహదారి అనేది తప్పనిసరిగా ఉండాలని పోస్టల్ డిపార్ట్మెంట్ క్వార్టర్స్ సమాంతరంగా గోడ నిర్మించి ప్రజలకు రహదారి కల్పించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించిన వెంటనే పని ప్రారంభించడం జరిగింది.అనంతరం మెదక్ ఐసిడిఎస్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి సిబ్బంది విధులకు హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు సిబ్బంది విధులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు బాలల సదనాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించారు పిల్లలతో మాట్లాడుతూ పిల్లల విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని మెనూ విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో పాటు మెదక్ మున్సిపల్ కమిషనర్, జానకిరామ్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరిండెంట్ శ్రీహరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్. సందర్శించారు.ఈ సందర్భంగా బేసిక్ ట్రైనింగ్ లో భాగంగా డి.టి.సి. (జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్) లో శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుల్స్ తో ఎస్పీ మాట్లాడుతూ.. ఈ 9-నెలల బేసిక్ ట్రైనింగ్ మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా దృఢంగా చేస్తుందని, సర్వీసు మొత్తం ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడుతుంది అన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్ అందరు ఇన్స్ట్రక్టర్స్ చెప్పిన లా-క్లాస్ లను శ్రద్ధగా విని, గ్రౌండ్ నందు బాగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఈ ట్రైనింగ్ ద్వారా డైలీ విధులలో ఎదురయ్యే సమస్యలను ఏవిధంగా అధిగమించాలని, అత్యవసర, విపత్కర సమయాలలో సైతం ఏ విధంగా నిలబడలనే ధైర్య సహసాలను మనలో నింపుతుంది అన్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది మీ మీ జిల్లాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించి, జిల్లా, రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం ట్రైనీ కానిస్టేబుల్స్ ఒక్కొకరితో మాట్లాడుతూ వారికి ఏమైనసమస్యలున్నాయ అని అడిగి తెలుసుకున్నారు ఎస్పి తో పాటు అడిషనల్ ఎస్పి సంజీవ్ రావు డిఎస్పీ సత్తయ్య ఉన్నారు


## ఉత్తమ ఉపాధ్యాయులను విద్యార్థులు జీవితాంతం గుర్తించుకుంటారు

**డి అంజయ్యా విశ్రాంత మండల విద్యాధికారి.**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని నంది కంది ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా మరియు మండల విద్యాధికా విద్యాధికారిగా పని చేసి ఇటీవల పదవి విరమణ పొందిన డి అంజయ్యను మరియు ఐదు మంది ఉపాధ్యాయులు పాఠశాల నుండి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కేశవరావు, రామకృష్ణ, మాధవి లత అన్నపూర్ణ, చంద్రకళ ఉపాధ్యాయులను వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించడం జరిగింది. భావి భారత పౌరులను తయారు చేసే ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, విద్యార్థులు ఉత్తమ బోధన చేసిన ఉపాధ్యాయులను జీవితాంతం గుర్తుంచు కుంటారని విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య అన్నారు. నంది కంది పాఠశాలకు ఇతర పాఠశాల నుండి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ ఉపాధ్యాయులు సిఆర్పిలు రాజేశ్వర్ ఝాన్సీ వెంకటరత్నం పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి వీధుల్లో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు ముందుగా అధికారులు సిబ్బంది పనితీరును సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు కార్యాలయ నిర్వహణ సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు అంకితభావంతో విధులు నిర్వహించాలని వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలకు సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు